# ముందుగా నిర్ణయించెను




## PREDESTINED

**నిత్యత్వము నుండి నిత్యత్వమునకు** | **ముందుగా నిర్ణయించెను** | **ఒకటవ పాఠము**

ఈ లోకములో మన ఉనికి ఆకస్మికము కాదు. మొట్టమొదటి సూర్యోదయమునకు పూర్వమే మన నిమిత్తమై జాగరూకతతో రూపొందించ బడిన ఒక సంకల్పము గలదు. దేనిపై మనము నడుచుచున్నామో ఆ యీ మంచిభూమి దాని ప్రస్తుత రూపమునకు పరిణామము చెందలేదు. ఆదికాండ వివరణ ప్రకారము నేల మీద జీవరాశి యావత్తు తమతమ జాతిని పునరుత్పత్తి చేసుకొనగలుగు రీతిగా పరిపక్వత చెందిన స్థాయిలో సృష్టింపబడినది. దేవుడును, సృష్టికర్తయునైన యెహోవా తన యొక్క కోరిక ప్రకారముగా మానవుల యొక్క పాత్రను ముందుగానే సంకల్పించెను. మరియు, ఆయన ఆ సంకల్ప ప్రకారమే ఈ లోకమును సృష్టించెను. కాలారంభమునకు పూర్వమే, నిత్యత్వములోనే దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ఆయనతో ఉండెను. వాస్తవమునకు అపొస్తలుడైన యోహాను చెప్పినట్లు ఈ లోకము యేసుక్రీస్తు మూలముగా కలిగెను.

*"ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవునియొద్ద ఉండెను. వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయనలేకుండ కలుగలేదు."* *యోహాను. 1:1-3*

ఆదియందు భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను. చీకటి అగాధ జలముపైన కమ్మియుండెను (ఆదికాండము 1:1 ff). దేవుని ఆత్మ జలముల మీద అల్లాడుచుండెను. యేసుద్వారాను, యేసునిమిత్తమును సమస్తమును సృజింపబడెను.

*"ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆది సంభూతుడై యున్నాడు. ఏలయనగా ఆకాశమందున్నవియు, భూమియందున్నవియు, దృశ్యమైనవి గాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను ప్రభుత్వములైనను ప్రధానులైనను అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను. సర్వమును ఆయనద్వారాను ఆయనను బట్టియు సృజింపబడెను. ఆయన అన్నిటికంటె ముందుగా ఉన్నవాడు ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు."* *కొలొస్స. 1:15-17*

అయినప్పటికిని, ఈ లోక నిర్మాణములో మొదటి చర్య (first move) చేయబడక పూర్వమే దేవుని కుమారులుగా విశ్వాసులను దత్తతచేసుకొను పథకము ఉన్నది. తన యొక్క నిత్యరాజ్యములో కుమారులు కావలెనని దేవుడు కోరెను. ఆయన చేసి యున్నట్లుగా మనలను రూపొందించుటకును, లోకమున్నరీతిలో దానిని సృష్టించుటకును కారణమిదే. అపొస్తలుడైన పౌలు చెప్పినట్లు తన యొక్క కుమారులుగా దత్తత చేసుకొనుటకు దేవుని ప్రేమించువారి విషయమై దేవుడు ముందుగానే సంకల్పించెను లేక, ముందుగా నిర్ణయించెను.

*"మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను. ఎట్లనగా, తన ప్రియుని యందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తనకోసము నిర్ణయించుకొని, మనము తనయెదుట పరిశు ద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తుపునాది వేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను యేర్పరచుకొనెను."* *ఎఫెసీ. 1:3-6*

సేవకులనుగాని దూతలనుగాని కోరక, దేవుడు కుమారులనే కోరియున్నందున, సాధారణముగా ఆయనే ఎరిగియుండిన కొన్ని పరిస్థితులను ఆయన రూపొందించవలసి వచ్చెను. ఆ పరిస్థితులనుబట్టి ఈ లోకము రూపొందించబడెనని మనమెరుగుదుము. జంతుజాలముల జీవనముకై భూమి సిద్ధమగుటకు కేవలము నాలుగు దినములే దేవునికి సరిపోయినవి.

పరిణామ సిద్ధాంతము (the theory of evolution) కేవలము సృష్టిని గూర్చిన యొక మానవ సిద్ధాంతమేనని మనము గుర్తింపవలసి యున్నది. అలాగుననే సృష్టిని గూర్చిన బైబిలు వివరణను ఎవరును ఎన్నడును ఖండించ లేకపోయిరని కూడ మనము గమనింపవలసియున్నది. మనము మరియు ఈ విశ్వము ఎట్లు, ఎందుకు ఉనికిలోనికి వచ్చెనో అనుదానికి సంబంధించి ఇదే ఉత్తమమును, అత్యంత సంపూర్ణమునైన సమాధానమునై యున్నది.

తనకు కుమారుడుగనుండుట కొరకై జీవాత్మ లేక జీవించు ప్రాణియని పిలువ బడిన మొదటి అభ్యర్థి (first candidate)ని దేవుడు ఆరవ దినమున సృజించెను. మొదటి వాడైన జీవించు ప్రాణిని దేవుడు ఈ క్రింద విధముగా నిర్మించెను.

*"దేవుడైన యెహోవా నేల మంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్ర ములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను."* *ఆది. 2:7*



ఈ మొదటి ప్రాణిని దేవుడు ఆదాము అని పిలిచెను. అప్పటినుండి జన్మించిన ప్రతి ఒక్కరు ఆదాము కలిగియుండిన లక్షణములనే కలిగి జన్మించుచున్నారు (అపొ. కార్య. 17:26)

జీవించు ప్రాణిలోని రెండు భాగములయొక్క ప్రత్యేకతను గుర్తింపుము. ఒక భాగము భూమి యొక్క పదార్థము నుండియు మరియొక భాగము దేవుని నుండియు వచ్చినవి. ఈ రెండు భాగములను వర్ణించు ఇతర బైబిలు పదజాలములు ఈ క్రింది లేఖనములలో ప్రయోగింపబడినవి.

*"మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసిన దేవునియొద్దకు మరల పోవును."* ప్రసంగి 12:7

*"మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపువారికి భయపడకుడిగాని, ఆత్మను దేహమును కూడ నరకములో నశింప చేయగలవానికి మిక్కిలి భయపడుడి."* మత్తయి 10:28

*"కావున మేము అధైర్యపడము మా బాహ్యపురుషుడు కృశించుచున్నను. ఆంతర్య పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు."* 2 కొరింథీ. 4:16

ఈ లోకములో మన భౌతికదేహము మన ఆత్మకొరకై కేవలము పాత్ర వంటిదే. మన ఆంతర్యపురుషుడు దేవుని నుండి వచ్చెను. మరియు, మనయొక్క ఆత్మతో గుర్తింపబడును. మరియు ఆత్మయే అసలు వ్యక్తి. భౌతికజన్మ అను ప్రక్రియలో మనము జీవించు ప్రాణులమైతిమి మరియు, శీలమును, వ్యక్తిత్వమును అభివృద్ధి పరచుకొంటిమి. మనయొక్క అసలు వ్యక్తి శాశ్వత ఉనికిని కలిగియుండును.



కాలాంతములో అనేక మంది కుమారులను మహిమలోనికి తెచ్చునట్లు యేసు తిరిగి వచ్చుట దేవుని సంకల్పములో ఒక భాగమై యున్నది. దయచేసి, ఈ క్రింది లేఖనమును ఆలోచింపుము.

*"ఎవని నిమిత్తము సమస్తమును ఉన్నవో, యెవని వలన సమస్తమును కలుగుచున్నవో, ఆయన అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమల ద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును."* హెబ్రీ. 2:10

ఈ ఉద్దేశ్యము కొరకే మనుష్యులందరూ సృజింపబడియున్నారు. మరియు "మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానమును కలిగియుండవలెనని దేవుడు కోరుచున్నాడు." (1 తిమోతి. 2:4). పరలోకములో తన యొక్క నిత్యరాజ్యమందు పాలివారగుటలో ఎవరును తప్పిపోవలెనని దేవుడు ఇచ్చయింపక పోవుచున్నను, ముందుగా నిర్ణయించిన ఆయన సంకల్పము ఆయ నను ప్రేమించువారి కొరకు మాత్రమే.

*"దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువ బడిన వారికి మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. ఎందుకనగా, తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగు నట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారుని తో సారూప్యము గల వారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను. ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను. ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమ పరచెను."* రోమా. 8:28-30

కాలమునకు పూర్వమే ఉండిన నిత్యత్వములోని మన పాత్రను "ముందుగా నిర్ణయించెను" అను మాట ఎంతో యుక్తముగా వర్ణించును. తన రాజ్యములో మనలను తన కుమారులనుగా కలిగియుండునట్లు మనము దేవుని మనస్సులో సంకల్పముగానుంటిమి. ఈ సంకల్పమును మనము మనస్సునందుంచుకొని బైబిలును చదువవలసినవారమై యున్నాము. అట్లు కాని యెడల, గ్రహించుటకు లేఖనములు కష్టముగా అగుపించును. మన కొరకైన దేవుని సంకల్పమును అర్థము చేసుకొని దాని యందు మనము విశ్వాసము కలిగియుండినపుడు మనము దేవుని ప్రేమింతుము.

ఈ లోకమును సృష్టింపక పూర్వమే దేవుడు మన యొక్క పాత్రను నిర్ణయించెను. సృష్టిలోని భౌతిక వస్తువుల కంటే మనము ఎక్కువ ముఖ్యమైన వారమని గ్రహించుట గొప్ప సంగతికాదా? వాస్తవమునకు, కుమారులు కావలెనని దేవుడు కోరియుండని యెడల ఈ లోకమును సృష్టించుటకు కారణమేదియు ఉండబోదు.

దేవుడు సృష్టించిన మొదటిమనుష్యులు దేవుని చిత్తమునకు విరోధముగా లేచినను తాను ముందుగా ఎరిగిన వారి కొరకై ముందుగా నిర్ణయించిన సంకల్పమును ఆయన విడిచిపెట్టియుండలేదు. "ముందుగా ఎరుగుట" అనుమాటను అపోస్తలుడైన పౌలు ప్రయోగించుటకు కారణమేమనగా, మన భవిష్యత్తును ఎరుగగల సామర్థ్యమును దేవుడు కలిగియుండుటయే. అయినను, అది నియంత్రించబడ (controlled) లేదు. ఈ పైలేఖనము ఎవరికి వ్రాయబడెనో ఆ క్రైస్తవులను దేవుడు ముందు ఎరిగెను. ఏలయనగా, వారు ఆయన సంకల్పమును అంగీకరించిరి. దేవుని సంకల్పము నుండి మానవులు నశించినందున యేసుక్రీస్తు ద్వారా మన యొక్క రక్షణ సంకల్పమును కొనసాగింప దేవునికి అవసరమైనది.

*"మరి ఎవనివలనను రక్షణ కలుగదు ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము."* అపొ. కార్య. 4:12

మనలో ప్రతి ఒక్కరు మన సొంత అభీష్టమును నెరవేర్చు కొనవలసిన వారమై యున్నాము. అయినప్పటికిని, దేవుని సంకల్పమును మనము అంగీకరించుటకు లేదా తృణీకరించుటకు మన అభీష్టము పరిమితము చేయబడినది. దేవుని కుమారులుగా నుండుటకే తప్ప మనయొక్క ఉనికికి ఏ ఉద్దేశ్యమైనను లేదు.

ఆయా యుగములలో దేవుడు మానవులతో పని చేసి యుండిన విధానమే బైబిలులోని దైవిక కథనము. మనము దేవునితో సమాధాన పరచబడుటకు సంబంధించి, దేవుని కుమారుడైన యేసు క్రీస్తు యొక్క పాత్రే ప్రధాన అంశము. మానవుని కొరకు ముందుగా నిర్ణయింపబడిన దేవుని ఉద్దేశ్యముల నుండి తప్పిపోయి "లోకము అను స్థితి"లో నున్న మానవుల కొరకు దేవుడు చేసిన యావత్తును చెప్పుటకు **"పిలిచెను"** అనుమాట ఎట్లు యుక్తమైనదో మన తదుపరి పాఠము చూపించును.



**A. సరియైన జవాబు క్రింద గీత గీయుము.**

1. **ఈ రెండు సంఘటనలలో ముందు జరిగినది:**
   a. మానవుని కొరకైన యొక సంకల్పము.
   b. లోక నిర్మాణము.
2. ముందుగా నిర్ణయించెను అను మాటకు భావము:
   a. స్వయంనిర్ణయావకాశము లేకుండుట.
   b. ముందుగా సంకల్పించుట.
3. కుమారులను కలిగియుండుటకు దేవుడు సంకల్పించిన విధము
   a. సహజ పుట్టుక ద్వారా.
   b. యేసుక్రీస్తు ద్వారా దత్తత.
4. యేసు దేవునితో వుండినది ఎప్పుడనగా:
   a. మానవుని కొరకైన సంకల్పమును దేవుడు రూపొందించినప్పుడు.
   b. ఆదాము పాపము చేసిన తరువాతనే
5. మొదటి మానవులు దేవుని చిత్తమునకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేసినప్పుడు:
   a. దేవుడు మానవులను విడిచిపెట్టెను.
   b. దేవుడు తన యొక్క సంకల్పమును కొనసాగింప పనిచేసెను.

**B. ఖాళీలను పూరింపుము.**

1. యేసుక్రీస్తు ద్వారా ............................................... మనలను ముందుగా తన కోసము నిర్ణయించు కొనెను.”
2. ఆయన (కీస్తు) అదృశ్య దేవుని స్వరూపియై సర్వ సృష్టికి ..................................యున్నాడు.
3. “ఆది యందు .............................................................................................. ఉండెను.”
4. “ఆయన (క్రీస్తు) అన్నిటి కంటే ముందుగా ఉన్నవాడు. ఆయనే సమస్తమునకు ..........................................................................”
5. “ఆయన (దేవుడు) ................................................................ పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను.”

**C. సత్యమా? అసత్యమా? దయచేసి, సరియైన జవాబుకు టిక్కు పెట్టుము.**

1. మానవులు మొదట అగుపించినప్పుడు భూమి ప్రస్తుత రూపములోనికి పరిణామము చెందెనని బైబిలు బయలు పరచుచున్నది. (సత్యము) (అసత్యము)
2. తనయొక్క రాజ్యములో కుమారులు కావలెనని దేవుడు కోరెను. మరియు తాను చేసి యుండినట్లే మనలను రూపొందించుటకు కారణమిదే. (సత్యము) (అసత్యము)
3. మన కొరకైన దేవుని సంకల్పమును గూర్చి మనలో ప్రతి ఒక్కరము మన సొంత నిర్ణయమును గైకొనవలసిన వారమై యున్నాము. (సత్యము) (అసత్యము)
4. సృష్టిని గూర్చిన బైబిలు వివరణ తప్పని ఎవరును ఎన్నడును నిరూపించలేదు. (సత్యము) (అసత్యము)
5. ఆదాము హవ్వలను సృష్టించక పూర్వమే దేవుడు యేసు క్రీస్తు ద్వారా ఒక రక్షణ సంకల్పమును రూపొందించెను. (సత్యము) (అసత్యము)
6. మన కొరకు దేవుడు ఒక ఉద్దేశ్యమును కలిగియుండని యెడల లోకము కొరకు ఏ ఉద్దేశ్యమును ఉండబోదు. (సత్యము) (అసత్యము)
7. దేవుని యొద్ద నుండి వచ్చిన మన ఆత్మ మన ఆంతర్యపురుషుడుగా గుర్తింపబడును. (సత్యము) (అసత్యము)
8. లోకములోని జీవరాసులు పరిపక్వత చెందినదశలో నిర్మింపబడినవి. మరియు, తమ తమ జాతిని పునరుత్పత్తి చేయగల సామర్థ్యము కలిగియుండెను. (సత్యము) (అసత్యము)
9. క్రైస్తవులు దేవునిని అంగీకరించినందున దేవుడు వారిని “ముందు ఎరిగెన”ని బైబిలు గ్రంథకర్తలు చెప్పగలిగిరి. (సత్యము) (అసత్యము)
10. తన యొక్క రాజ్యములో కుమారులను కలిగియుండుటకైన దేవుని పథకము కేవలము దేవుని ప్రేమించువారి కొరకే. (సత్యము) (అసత్యము)

ఈ కోర్సును పూర్తిచేయగోరు వారు మాకు వ్రాయండి మీరు పూర్తిచేసిన ప్రశ్నావళి మాకు పంపిన యెడల వాటిని దిద్ది తిరిగి మీకు పంపగలము.

For Copies contact:
Visit our website: www.kingdomofchrist.info
For copies contact: wayne.hwdavis@gmail.com